https://epaper.agranetha.com

RNI NO : TELTEL/2015/66279



# అగ్రనేత

తెలుగు దినపత్రిక

Telugu Daily

ఆంధ్రప్రదేశ్ - తెలంగాణ ఎడిటర్ : ఉప్పగల్ల సంతోష్ కుమార్ సంపుటి : 09 సంచిక : 172 జిల్లు : 4 వెల: రూ : 2 గురువారం , 29 ఆగస్టు 2024

## రూ.2 లక్షలకు పైబడిన

# రుణాలపై క్లారిటీ ఇచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



తెలంగాణలో రెండు లక్షల రైతు రుణమాఫీపై మరోసారి క్లారిటీ ఇచ్చారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. రెండు లక్షల పైన రుణాలు ఉన్నవారికి షరతులు వర్తిస్తాయని తేల్చి చెప్పారు. అదే సమయంలో మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావుపై విమర్శలు ఎక్కుపెట్టారు సీఎం రేవంత్.కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రేవంత్‌రెడ్డి సర్కార్ రెండు లక్షల రైతు రుణమాఫీ పథకం అమలు చేసింది. మ్నొత్తం మూడు విడతల్లో రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేసింది. అయితే.. రేషన్ కార్డు లేకపోవటం, ఆధార్ కార్డులో తప్పులు, పట్టాదార్ పాస్‌బుక్స్‌లోని పేరుతో సరిగా లేకపోవటం లాంటి కారణాలతో కొందరు రైతులకు రుణమాఫీ జరగలేదు. అలాగే.. రెండు లక్షలకు పైగా రుణాలు ఉన్న రైతులకు కూడా రుణమాఫీ కాలేదు. దీనిపైనా ఆయా రైతులు ఆందోళన చెందుతున్నారు. అర్హతలు ఉన్నా రుణమాఫీ కాలేదంటూ కొందరు రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రోడ్డెక్కి నిరసనలు తెలుపుతున్నారు. ఈ నేపథ్యంలో.. ఎలాంటి షరతులు లేకుండా రెండు లక్షల లోపు రైతు రుణాలు మాఫీ చేయాలని డిమాండ్ చేస్తున్నారు. ఈ క్రమంలోనే.. రెండు లక్షలకు పైబడిన రుణాలపై స్పష్టత ఇచ్చారు సీఎం రేవంత్‌రెడ్డి. రెండు లక్షలకు పైన ఉన్న మొత్తాన్ని చెల్లిస్తే రుణమాఫీ వర్తిస్తుందన్నారు. అందరికీ రుణమాఫీ జరుగుతుందని స్పష్టం చేశారు. రైతు రుణాలు మాఫీ కాని వారి సమస్యల పరిష్కారానికి కలెక్టరేట్లలో గ్రీవెన్స్ పెట్టామని చెప్పారు. రుణమాఫీ కానివారి లిస్ట్ కలెక్టరేట్‌లో ఇవ్వాలన్నారు. ఇప్పటివరకు 17వేల 933 కోట్లు జమ చేశామని ప్రకటించారు సీఎం రేవంత్‌రెడ్డి. ఇక.. మరోవైపు.. కేటీఆర్, హరీశ్‌రావుపై విమర్శలు ఎక్కుపెట్టారు సీఎం రేవంత్‌రెడ్డి. రుణమాఫీ విషయంలో హరీష్‌రావు సవాల్ చేసి పారిపోయారని విమర్శించారు. రెండు లక్షల రు-ణమాఫీ చేస్తే రాజీనామా చేస్తానని చేయకుండా పారిపోయారని ఆరోపించారు. రైతు రుణమాఫీ విషయంలో బీఆర్ఎస్ నేతలు లేనిపోని ఆరోపణలు, రైతుల్ని తప్పుదారి పట్టించేలా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. రుణమాఫీ కాలేదని చెప్తున్న హరీష్‌రావు, కేటీఆర్ ప్రతి రైతు దగ్గరకు వెళ్లి.. రుణమాఫీ కాని వారి వివరాలు సేకరించలన్నారు. వివరాలు సేకరించి కలెక్టరేట్‌లో ఇవ్వాలని హరీష్‌రావు, కేటీఆర్ సూచించారు సీఎం రేవంత్‌రెడ్డి. మరిన్ని తెలంగాణ వార్తల కోసం ఇక్కడ క్లిక్ చేయండి..

## అర్చకులకు చంద్రబాబు

# గుడ్ న్యూస్



అగ్రనేత న్యూస్ : చంద్రబాబు నేతృత్వంలోని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అర్చకులకు గుడ్ న్యూస్ చెప్పింది. మేనిఫెస్టో హామీల మేరకు అర్చకుల వేతనాన్నిరూ.15 వేలకు పెంచింది. ధూపదీప నైవేద్యాలకు ఇచ్చే మొత్తం రూ. 5 వేల నుంచి రూ.10 వేలకు పెంచుతూ ఆదేశాలిచ్చారు. ఆలయాల కల్యాణకట్టలో పని చేసే నాయి బ్రాహ్మణులకు కనీస వేతనం రూ.25 వేలు ఉండేలా చర్యలు చేపడుతోంది. దేవాలయాల ట్రస్ట్ బోర్డులో అదనంగా మరో ఇద్దరికి ఛాన్స్ ఇచ్చే అవకాశాలపైనా ఆలోచనలు చేస్తోంది. దేవాలయాల ఆస్తులను పరిరక్షించేందుకు కమిటీలను ఏర్పాటు చేయనుంది. అలాగే ఆధ్యాత్మిక పర్యటకాభివృద్ధిపైనా ప్రభుత్వం దృష్టి పెట్టింది. ఇందుకు దేవాదాయ, అటవీ, పర్యాటక శాఖల మంత్రులతో కమిటీ వేయాలని నిర్ణయించింది.మరోవైపు దేవాలయాల్లో ఆధ్యాత్మికత వెల్లివిరియాలని, అపచారాలకు చోటు ఉండకూడదని సీఎం చంద్రబాబు ఆదేశించారు. దేవాలయాల దగ్గర బలవంతపు మత మార్పిడులు, అన్యమతస్థుల ప్రచారం చేయకూడదని, భక్తుల మనోభావాలకు, ఆగమశాస్త్ర నిబంధనలకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. దేవాలయాల్లో పరిశుభ్రత, ప్రసాదంలో నాణ్యత, ప్రశాంత వాతావరణం కనిపించేలా చర్యలు చేపట్టాలని సూచించారు.


## కానిస్టేబుల్ కొలువులకు నోటిఫికేషన్ వాయిదా..

# విడుదల తేదీ వెల్లడించిన కమిషన్




దేశ రక్షణ దళంలో భారీగా కానిస్టేబుల్ ఉద్యోగాల భర్తీకి ఆగస్టు 27న విడుదలకావాల్సిన కానిస్టేబుల్ (జీడీ) నియామకాల నోటిఫికేషన్ విడుదల వాయిదా పడింది. స్టాఫ్ సెలక్షన్ కమిషన్ (ఎస్సెస్సీ) వార్షిక క్యాలెండర్ 2024-25 ప్రకారం ఆగస్టు 27న నోటిఫికేషన్ వెలువడాల్సి ఉండగా.. అడ్మినిస్ట్రేటివ్ కారణాల వల్ల సెప్టెంబర్ 5వ తేదీకి వాయిదా వేసినట్లు ఓ ప్రకటనలో తెలిపింది. వచ్చే ఏడాది జనవరి లేదా ఫిబ్రవరిలో రాత పరీక్షలు

## పోలవరం నిర్మాణంలో కీలక పరిణామం..




రూ.12,500 కోట్ల ప్రతిపాదనకు కేంద్ర కేబినెట్ ఆమోదం

భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర కేబినెట్ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. పోలవరం నిర్మాణానికి నిధులకు ఇచ్చేందుకు కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. 12 వేల 500 కోట్ల రూపాయలు ప్రతిపాదనకు ఆమోదం తెలిపింది. ప్రాజెక్ట్ తొలి దశ నిర్మాణానికి అవసరమైన ప్రతిపాదనలకు కేంద్ర కేబినెట్ ఓకే చెప్పింది. అలాగే, దేశంలో 12 పారిశ్రామిక స్మార్ట్ సిటీస్ ఏర్పాటు చేయాలని కేబినెట్‌లో నిర్ణయించారు. ఇందులో భాగంగా ఏపీ, తెలంగాణ, బిహార్, పంజాబ్‌లోనూ ఇండస్ట్రియల్ స్మార్ట్ సిటీస్ ఏర్పాటు చేయనున్నారు. 28 వేల 602 కోట్ల రూపా-యలతో ఈ ప్రాజెక్ట్‌ను చేపట్టనున్నారు. తెలంగాణలోని జహీరాబాద్, ఏపీలోని ఓర్వకల్లు, కొప్పర్తి ప్రాంతాలను స్మార్ట్ సిటీస్ కోసం ఎంపిక చేసింది కేంద్రం.2 వేల 621 ఎకరాల్లో 2, 786 కోట్ల రూపాయలతో ఓర్వకల్లు పారిశ్రామిక స్మార్ట్ సిటీలో మౌలిక వసతులు కల్పించనున్నారు. ఈ ప్రాజెక్ట్ ద్వారా 45 వేల మందికి ఉపాధి లభించనుంది. మొత్తం 12 వేల కోట్ల రూపాయల పెట్టుబడులు రానున్నాయి. 2 వేల 137 కోట్ల రూపాయల వ్యయంతో కడపలోని కొప్పర్తిలో పారిశ్రామిక స్మార్ట్ సిటీని ఏర్పాటు చేయనున్నారు. మొత్తం 2 వేల 596 ఎకరాల్లో దీన్ని నిర్మించనున్నారు. ఈ ప్రాజెక్ట్ ద్వారా 54 వేల మందికి ఉపాధి లభించనుంది. 3 వేల 245 ఎకరాల్లో తెలంగాణలోని జహీరాబాద్‌లో పారిశ్రామిక స్మార్ట్ సిటీ ఏర్పాటు చేయనున్నారు. 2 వేల 361 కోట్ల రూపాయలతో మౌలిక సదుపా-

# ఏపీ కేబినెట్ కీలక నిర్ణయాలు..

## రివర్స్ టెండరింగ్ సహా 12 అంశాలకు ఆమోదముద్ర..!



అగ్రనేత న్యూస్ : క్రమక్రమంగా ఆంధ్రప్రదేశ్ పాలనలో తన మార్క్ తీసుకువచ్చేందుకు ప్రయత్నిస్తున్నారు ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు. ఈ క్రమంలో కేబినెట్ భేటీలో కొన్ని కీలక నిర్ణయాలు తీసుకున్నారు. రివర్స్ టెండరింగ్ విధానాన్ని రద్దు చేస్తూ నిర్ణయం తీసుకుంది మంత్రివర్గం. డిజిటలైజేషన్ దిశగా అడుగులు వేస్తోంది ఏపీ ప్రభుత్వం. ఈ క్రమంలో మొదటి సారి పేపర్‌లెస్ ఈ-క్యాబినెట్ సమావేశం నిర్వహించింది. అజెండా మొదలు.. నోట్స్ వరకు అన్ని ఆన్‌లైన్‌లోనే మంత్రులకు అందజేశారు. కేబినెట్ భేటీలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సచివాలయం మొదటి బ్లాకు మంత్రివర్గ సమావేశ మందిరంలో బుధవారం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన తొలి ఈ-కేబినెట్ జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మండలి సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను వెలగపూడిలోని రాష్ట్ర సచివాలయం నాల్గవ భవనం ప్రచార విభాగంలో రాష్ట్ర సమాచార పౌర సంబంధాలు, గృహ నిర్మాణ శాఖామాత్యులు కొలుసు పార్థసారధి మీడియాకు వివరించారు.2014-2019 మధ్య కాలంలో నిర్వహించిన కాగిత రహిత (పేపర్‌లెస్) కేబినెట్ తరహా మరొక అధునాతన అప్లికేషన్ వినియోగించి నేడు మొదటి ఈ %-% కేబినెట్ సమావేశాన్ని నిర్వహించింది రాష్ట్ర ప్రభుత్వం. ఢిల్లీలోని నేషనల్ ఇన్ఫర్మేటిక్స్ సెంటర్ (ఎన్ఐసీ) అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో రూపొందించిన బహుళ ఫీచర్లతో కూడిన సమగ్ర అప్లికేషన్ ఆధారంగా చేసుకొని రాష్ట్ర ప్రభుత్వం నేడు ఈ-కేబినెట్ నిర్వహించింది. ఈ-కేబినెట్ విధానంలో మంత్రివర్గ ఎజెండా, కేబినెట్ నోట్స్ ఇలా అన్నీ ఆన్ లైన్ లోనే అందుబాటులో ఉంటాయి. పేపర్‌లెస్ కాన్సెప్ట్‌తో ఈ-కేబినెట్ నిర్వహణ అంటే కార్యాచరణ సామర్థ్యాన్ని మెరుగుపరుస్తుంది. వాస్తవికతకు అద్దం పడుతుంది. తద్వారా పర్యవేక్షణ సామర్థ్యం పెరుగడంతో పాటు పర్యావరణానికి అనుకూలమైన విధానం.ఈ-కేబినెట్ వల్ల ఉపయోగాలు:కేబినెట్ నిర్ణయాల అమలు తీరును మంత్రులు సమర్థంగా పర్యవేక్షించే వీలు కలుగుతుంది. ఎక్కడైనా, ఎప్పుడైనా సంబంధిత సమాచారం ఆన్‌లైన్‌లో యాక్సెస్ చేసేందుకు అనుకూలంగా ఉంటుంది. సమాచారం గోప్యంగా ఉంచేందుకు వీలుంటుంది. కేబినెట్ నిర్ణయాల అమలు స్థితిని ఎప్పటికప్పుడు సమర్థవంతంగా పర్యవేక్షించడం, అంచనా వేసేందుకు అనుకూలంగా ఉంటుంది. సమగ్ర డేటా విశ్లేషణ, రిపోర్టింగ్ సామర్థ్యం, అనధికార యాక్సెస్ ను నిరోధించి సమాచారాన్ని భద్రపరిచేందుకు అవకాశం ఉంది. అవసరమైతే వర్చువల్ కేబినెట్ సమావేశాన్ని ఈ %-% ఆఫీస్ తో అనుసంధానం చేయడం, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఉపయోగించడం వంటి అదనపు లక్షణాలను కలిగి ఉంది.రాష్ట్రంలో జనావాస ప్రాంతాల్లో 14,000 సీసీ కెమెరాలు ఉన్నాయని, అలాగే ప్రైవేట్ యాజమాన్యంలో, ప్రైవేట్ స్థలాలు మరియ భవనాల దగ్గరున్న సీసీ టీవీలు అనుసంధానం చేయడం ద్వారా శాంతి భద్రతల పర్యవేక్షణకు ఉపకరిస్తుంది. కనుక దీనిపై ఒక ప్రణాళికాబద్ధమైన చర్యలు చేపట్టాలని కేబినెట్ కు ముఖ్యమంత్రి సూచించారు. రియల్ టైమ్ గవర్నెన్స్ కు సాంకేతికతను జోడిస్తూ ఇన్సిడెంట్ మానిటరింగ్ సిస్టమ్, అలర్ట్ మేనేజ్ మెంట్ సిస్టమ్ ద్వారా రాష్ట్రంలో జరిగే సంఘటనలు ఎప్పటికప్పుడు ప్రత్యక్ష పర్యవేక్షణ చేసి తగు చర్యలు చేపట్టేందుకు వీలుంటుందని అన్నారు. డ్రోన్ల వినియోగం ద్వారా కూడా రోడ్లపై గుంతలు గుర్తించడం, దోమల నియంత్రణ, అంటువ్యాధులు అరికట్టడం, తక్కువ ఖర్చుతో వ్యవసాయంలో మందుల పిచికారీ చేసేందుకు దోహదపడుతుందన్నారు.

# పండ్ల బల్లయ్య మృతికాంగ్రెస్ పార్టీ కి తీరని లోటు ఎంపీ ఆర్





ఉప్పల్, ఆగస్టు 28 ( అగ్రనేత ): ఉప్పల్ ఓల్డ్ భరత్ నగర్ కి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బాలయ్య మృతి పార్టీ కి తీరని లోటు అని ఉప్పల్ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి అన్నారు.ఉప్పల్ నియోజకవర్గ ఇంచార్జి పరమేశ్వర్ రెడ్డి సంతాపం వ్యక్తం చేశారు.కాంగ్రెస్ పార్టీ పటిష్టతకు ఆయన చేసిన సేవలు మరువలేనిదన్నారు. వారి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. వారి కుటుంబానికి దేవుడు మనోధైర్యం కల్పించాలని ఆశాభావం వ్యక్తం చేశారు. వారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా నిలుస్తుందని తెలిపారు.

# స్వామి ప్రతిష్ట మహోత్సవంలో పాల్గొన్న బిజెపి కార్పొరేటర్లు కక్కిరేణి చేతన హరీష్, బండారు శ్రీవాణి వెంకట్రావు





హబ్సిగూడ, ఆగస్టు 28( అగ్రనేత ): ఎన్ జి ఆర్ ఐ వద్ద గల శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయంలో ఆంజనేయస్వామి పునః ప్రతిష్ట మహోత్సవం ఘనంగా జరిగింది. శ్రీ వల్లి దేవసేనా సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ప్రతిష్ట, శ్రీ కంచి కామకోటి మూలమ్నాయ సర్వకోటి సర్వజ్ఞ పీఠ జగద్గు రువుల దివ్య ఆశీస్సులతో ప్రతిష్ట మహోత్సవాలు జరుగుతున్నాయి. ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంలో హబ్సిగూడ డివిజన్ కార్పొరేటర్ కక్కిరేణి చేతనహరీష్, రామంతపూర్ కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకటరావు లు హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఈవో భాగ్యలక్ష్మి, అలయ దర్మకర్తలు లక్ష్మీనారాయణ, నాగయ్య, నర్సింహులు,వెంకట్ రెడ్డి,మట్ట అంజయ్య, బిజెపి ప్రధాన కార్యదర్శి చెల్లోజు ఎల్లాచారి, చింతకింది ప్రవీణ్, దారం వెంకటేష్ గుప్త, మట్ట అరవింద్,మరియు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకల్లో పాల్గొన్న కార్పొరేటర్ కక్కిరేణి చేతన హరీష్




రామంతాపూర్, ఆగస్టు 28( అగ్రనేత ):రామంతాపూర్ యాదవ సంఘం ఆధ్వర్యంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. యాదవ సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో పెద్ద ఎత్తున యాదవులు పాల్గొని కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కృష్ణాష్టమి వేడుకలకు హబ్సిగూడ డివిజన్ కార్పొరేటర్ కక్కిరేణి చేతన హరీష్ పాల్గొన్నారు ఈ సందర్భంగా కార్పొరేటర్ ను ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో పింజర్ల రఘు యాదవ్ ,సర్వబాబు యాదవ్ ,సర్వ సత్తయ్య యాదవ్,బాలరాజు యాదవ్, యాదవ ,నందకిషోర్ యాదవ్,మరియు యాదవ సోదరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మాధవ్‌బాగ్ క్లినిక్ ను ప్రారంభించిన - ఏం పి ఈటేల రాజేందర్

కూకట్ పల్లి ఆగస్టు 28 (అగ్రనేత ) : కూకట్ పల్లి సర్కిల్ వసంత నగర్, ధర్మారెడ్డి కాలనీ ఫేస్ – 2 లో మాధవ్ బాగ్ క్లినిక్ ను మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటేల రాజేందర్, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వర రావు తో కలిసి ప్రారంభించారు, అనంతరం వారు మాట్లాడుతూ ఆయుర్వేదం ఆయుష్షుని కాపాడి వృద్ధి చేసే వైద్యం, ఇది భారత దేశంలో అతి పురాతనకాలం నుండి వాడుకలో ఉన్న వైద్యం. ఆధునిక వైద్యం వచ్చిన తరువాత ఇది కొంచం వెనకబడినా ప్రస్తుతకాలంలో తిరిగి ప్రాచుర్యాన్ని సంతరించుకుంది. శస్త్రచికిత్స చేసే కొన్ని వైద్యరీతుల్లో ఆయుర్వేదం ఒకటి. అలాంటి పద్ధతులను అనుసరిస్తూ మాధవ్‌బాగ్ క్లినిక్ గుండె జబ్బులకు చికిత్స చేయడానికి నమ్మదగిన ఎంపికగా స్థిరపడింది – జబ్బుపడిన హృదయాలను నయం చేయడమే కాకుండా వాటిని



బలోపేతం చేసే చికిత్సలు అందించడం వారి గొప్పతనం అని తెలియజేశారు, ఈ కార్యక్రమంలో డాక్టర్లు, వైద్య సిబ్బంది, కాలనీవాసులు, బిజెపి నాయకులు, తదితర ప్రముఖులు పాల్గొన్నారు.

# సిసి రోడ్డు పనులలో నాణ్యత ప్రమాణాలు పాటించకుంటే కఠిన చర్యలు తప్పవు:కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్







చిలుకానగర్, ఆగస్టు 28( అగ్రనేత ): చిల్కానగర్ డివిజన్ లోని మరి చెట్టు నుండి శివాలయం వైపు 36 లక్షల రూపాయల వ్యయంతో నిర్మిస్తున్న సీసీ రోడ్డు పనులను చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్, జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మెంబర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ అధికారులతో కలిసి పర్యవేక్షించారు. సీసీ రోడ్డు నిర్మాణ సమయాన అధికారుల పర్యవేక్షణ ఉండాలని ,నాణ్యత ప్రమాణాలు పాటించే విధంగా అధికారులన్నీ జాగ్రత్తలు తీసుకోవాలని కార్పొరేటర్ అధికారులను ఆదేశించడం జరిగింది.ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా పూర్తి చేసుకుంటూ చిల్కానగర్ డివిజన్ లో అన్ని ప్రాంతాలకు సమన్యాయం చేస్తూ డివిజన్ ని అభివృద్ధి చేసుకుంటూ ముందుకు సాగుతున్నామని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ డి. ఈ. నిఖిల్ రెడ్డి, ఏ. ఈ. రాజ్ కుమార్, వర్క్ ఇన్స్పెక్టర్ కేదార్, టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, సీనియర్ నాయకులు ఎద్దుల కొండల్ రెడ్డి, మాస శేఖర్ , ఎండి. షఫీ,ఎం.డీ.హనీఫ్, సుందర్,అనసూయ, శైనాజ్ బేగం, శ్యామ్ , రాజు, అసోసియేషన్ సభ్యులు , కాలనీ మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు .

# కవిత విడుదలైన సందర్భంగా మాజీ కార్పొరేటర్ గంథం జోత్స్నా నాగేశ్వరావు ఆధ్వర్యంలో సంబరాలు




రామంతాపూర్, ఆగస్టు 28 ( అగ్రనేత ):రామాంతపూర్ డివిజన్ నేహ్రూనగర్ కవిత కు బెయిల్ మంజూరై హైదరాబాద్ చేరుకున్న సందర్భంగా మాజీ కార్పొరేటర్ గంథం జోత్స్నా నాగేశ్వరావు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున టపాకాయలు పేల్చి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ మాట్లాడుతూ న్యాయం గెలిచిందని ఏ ఆధారాలు చూపకుండా అక్రమంగా 166 రోజులు జైల్లో పెట్టారని అన్నారు. రాజకీయ ప్రేరేపిత కేసులో ఆఖరికి న్యాయమే గెలిచిందన్నారు. ఎమ్మెల్సీ కవిత కి సుప్రీం కోర్ట్ నుండి బెయిల్ మంజూరు కావడం బిఆర్ఎస్ నాయకులు సంతోషం వ్యక్తం చేస్తున్నట్లు వెల్లడించారు.ఈ కార్యక్రమం లో బిఆర్ఎస్ నాయకులు




సూరం శంకర్ ,తుట్ నరసింహ ,మనీష్ ,కృష్ణ ,బాల్ రెడ్డి , ముత్యాల మధు ,తుడి జాన్ తదితరులు పాల్గొన్నారు.

# శాంతియుత వాతావరణంలో గణేష్ నవరాత్రి వేడుకలు జరుపుకోవాలి: ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి





ఉప్పల్, ఆగస్టు 28 ( అగ్రనేత ): గణేష్ నవరాత్రి ఉత్సవాలను శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సూచించారు. బుధవారం సాయంత్రం ఉప్పల్ రామస్వామి ఫంక్షన్ హాల్ లో జరిగిన ఉప్పల్ గణేష్ ఉత్సవ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు ఆకుల మహేందర్ ఆధ్వర్యంలో మండపనిర్వాకులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి హాజరై మాట్లాడారు.మండపాల నిర్వాహకులు పోలీసులు సూచించిన నిబంధనలు పాటించాలని అన్నారు. మండప నిర్వాహకులకు ఎలాంటి సమస్యలు ఉన్న తాను పరిష్కరిస్తానని పేర్కొన్నారు. అనంతరం మల్కాజ్గిరి ఏసీపీ చక్రపాణి మాట్లాడుతూ నిబంధనలకు లోబడి గణేష్ ఉత్సవాలు జరుపుకోవాలని అందుకు నిర్వాహకులకు పోలీసుల పూర్తి సహాయ సహకారాలు అందిస్తామన్నారు.గణేష్ నవరాత్రి ఉత్సవాల సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలపై పాటించవలసిన నియమ నిబంధనాలపై దిశ నిర్దేశం చేశారు.మండపాల పూర్తి బాధ్యత మండపాల నిర్వాహకుల దేనని ,ప్రతి మండపం వద్ద సీసీ కెమెరాలు తప్పకుండ ఏర్పాటు చేసుకోవాలని, సీసీ కెమెరాల ఏర్పాటు వలన ఏ చిన్న సంఘటన జరిగిన గుర్తించవచ్చు అన్నారు .మండపాల వద్ద మద్యం సేవించడం,ఆసాంఘిక కార్యకలాపాలు పాల్పడితే వారితో పాటుగా మండపాల నిర్వహకులు పై కేసులు నమోదు చేయడం జరుగుతుందని వెల్లడించారు. అనంతరం ఉప్పల్ సీఐ ఎం ఎలక్షన్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి మండపం వద్ద విధిగా పాయింట్ బుక్ ఏర్పాటు చేయడం జరుగుతుందని పోలీస్ అధికారులు,బ్లూ కోల్ట్ సిబ్బంది తరచు మండపాలు తనిఖీ చేయడం జరుగుతుందన్నారు. ఇనుప వస్తువులతో మండపాలు ఏర్పాటు చేయవద్దని,షాట్ సర్క్యూట్ కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రతి మండపాల నిర్వహకులు విద్యుత్ శాఖ అనుమతి తీసుకోవాలని సూచించారు. నవరాత్రి వేడుకలు సందర్భంగా మండపాల వద్ద, నిమజ్జనం సమయంలో డి. జే లకు అనుమతి లేదని పోలీస్ శాఖతో సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో ఉప్పల్ గణేష్ ఉత్సవ సమితి అధ్యక్షులు జెట్టా కిషోర్, కంది కంటి అశోక్ కుమార్ గౌడ్, బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, కే. ప్రదీప్ రెడ్డి,మాజీ అధ్యక్షులు భాషపల్లి నిరంజన్ చారి, ఏమండ్ల రామ్ రెడ్డి సీనియర్,నాయకులు సుక్క కిరణ్, చింతల నరసింహా రెడ్డి , గౌరిగే ఐలేష్, శ్రీనివాస్ చారి, బద్దం జ్ఞానేశ్వర్ గౌడ్, సురెడ్డి శ్రీనివాస్ రెడ్డి, పంగ మహేందర్ రెడ్డి, బూత్కూరి రాము, బోరంపేట రాము, ఆనంద్, అనిల్ రెడ్డి, బాలరాజు, ఆలే నరేందర్ తదితరులు పాలొన్నారు.

# నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం



**– విద్యుత్ శాఖ ఏ.ఈ. బి కిరణ్ కుమార్ రెడ్డి**

**ఉప్పల్, ఆగస్టు 28( అగ్రనేత ):** లైన్ల షిఫ్టింగ్, జిహెచ్ఎంసి రోడ్డు వైన్డింగ్ పనుల కారణంగా ఈనెల 29వ తేదీ గురువారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు విద్యుత్ శాఖ ఉప్పల్ భగాయత్ ఏ.ఈ. బి. కిరణ్ కుమార్ రెడ్డి ఒక ప్రకటనను తెలిపారు. 11 కెవి రామ్ రెడ్డి నగర్ ఫీడర్ ఉప్పల్ సబ్ స్టేషన్ పరిధిలోని బాలకృష్ణ నగర్, కెసిఆర్ నగర్ సాయికృష్ణ కాలనీ, శ్రీ రామ కాలనీ, వెంకట సాయి నగర్, శ్రీనగర్ కాలనీ, అన్నపూర్ణ కాలనీ, సాబేర కాలనీ, కురుమ నగర్, సత్యా నగర్, లక్ష్మీ శ్రీకాంత్ నగర్, కేటీఆర్ నగర్, భరత్ నగర్ రోడ్–10, కామాక్షి పురం, వాసవి నగర్, రామ్ రెడ్డి, కామాక్షి పురం రామంతపూర్ తదితర ప్రాంతాల్లో ఆ సమయంలో విద్యుత్ సరఫరా ఉండదని తెలిపారు. అలాగే 11 కె.వి. లక్ష్మీనారాయణ కాలనీ ఫీడర్ పరిధిలో టీ.వీ. కాలనీ, గాంధీ నగర్, నేతాజీ నగర్, అరవింద్ నగర్, శ్రీ రమణపురం, కేటీఆర్ కాలనీ, జనప్రియ అపార్ట్మెంట్స్, జిహెచ్ఎంసి డంపింగ్ యార్డ్, తదితర ప్రాంతాలలో ఆ సమయంలో విద్యుత్ సరఫరా ఉండదని వెల్లడించారు. విద్యుత్ వినియోగదారులు, వ్యాపారస్తులు తమ సిబ్బందితో సహకరించాలని ఏఈ కిరణ్ కుమార్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.

# ఓపెన్ స్కూల్ పోస్టర్ విడుదల.




సంగారెడ్డి అగ్రనేత న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం : సంగారెడ్డి మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బుధవారం ఓపెన్ స్కూల్ పోస్టర్ను జిల్లా ఓపెన్ స్కూల్ కోఆర్డినేటర్ వెంకటస్వామి విడుదల చేశారు. అనంతరం కో-ఆర్డినేటర్ మాట్లాడుతూ, చదువు మధ్యలో ఆపేసిన విద్యార్థులు 10, ఇంటర్మీడియట్లో చదువుకోవచ్చు అని అన్నారు. సంగారెడ్డి జిల్లాలోని ప్రాంతాల నుంచి ఉన్నటువంటి చదువుకు వచ్చి బంద్ చేసినటువంటి విద్యార్థులు ఓపెన్ స్కూలు ఇంటర్ గాని 10వ తరగతి గణి రాయవచ్చు అని తెలిపారు. బంద్ చేసిన వారికి పట్టుదల ఎక్కువ ఉంటుందని కోఆర్డినేటర్ వెంకటస్వామి తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శోభారాణి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# కలెక్టర్ కార్యాలయం ముందు ఐకెపి వివో ఏల ధర్నా



సంగారెడ్డి న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం : సమస్యలు వెంటనే పరిష్కరించాలని కోరుతూ ఐకెపి వివోఏలు సంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు బుధవారం ధర్నా నిర్వహించారు. సిఐటియు జిల్లా కార్యదర్శి సాయిలు మాట్లాడుతూ ఐకెపి వివో ఎలా వేతన లను నెలకు 26 వేల రూపాయల వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలని కోరారు. చిన్నచిన్న కంపెనీలలో పని చేసేటువంటి కార్మికులకు 25 నుంచి 30 వేల వేతనం ఇస్తున్నారని కష్టపడి పని చేస్తూ ఐకెపి వివో ఏలు కు మాత్రం చాలీచాలని జీతాలు ఇవ్వడం దురాదృష్టకరమని సాయిలు తెలిపారు. అనంతరం కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రం సమర్పించారు ధర్నాలో సంఘం జిల్లా అధ్యక్షుడు నాగేష్, ఉద్యోగులు పాల్గొన్నారు.

# ఒకవైపు మందుల కొరత, మరోవైపు బడుల మూత సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్.

సంగారెడ్డి అగ్రనేత న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం... పరిపాలన పడకేయడంతో జిల్లా ప్రజలకు సమస్యలు కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యం ప్రజల పాలిట శాపం తక్షణమే ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ డిమాండ్. సంగారెడ్డి జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రుల్లో మందులు దొరకక రోగులు అవస్థలు పడుతుంటే, మరోవైపు ఉపాధ్యాయులు లేక పాఠశాలలు మూతపడే పరిస్థితి వచ్చిందని సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ అగ్రహం వ్యక్తం చేశారు. ఫోను లేప్తగిరిలో ఇంత తతంగం జరుగుతుంటే ప్రభుత్వ యంత్రాంగం చూద్దాం చూస్తుందని మండిపడ్డారు, వానకాలం మొదలైనప్పటికీ పరిశుద్ధ నిర్వాహన చర్యలు తీసుకోకపోవడం వల్ల జిల్లాలోని పల్లెలు, పట్టణాల్లో దోమలు విద్రుంబిస్తున్నాయని, దీంతో ప్రజలు మలేరియా, మరియు డెంగీ వంటి సీజనల్ రోగాల బారిన పడి ఇబ్బందులు పడుతున్నారు వైరల్ ఫీవర్ వంటి జరాలు వస్తుంటే వైద్య యంత్రాంగం చూద్దాం చూస్తుందని ఆయన తెలిపారు. వైద్యం కోసం సర్కార్ ఆసుపత్రులకు వెళ్తే అక్కడ మందులు లేకపోవడంతో సరియైన వైద్యం అందడం లేదన్నారు. సంగారెడ్డి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో పాటు ప్రాంతీయ దావకానలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో మందుల కొరత ఉండటం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనం అన్నారు,కనీసం మూడు నెలల బంపర్ స్టాక్ మందులు ఆసుపత్రిలో ఉండేలా చూడాల్సిన ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం ప్రదర్శిస్తుందని ఫైరయ్యారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో మందులు లేకపోవడంతో ప్రైవేట్ దుకాణాల్లో మందులు కొనుగోలు చేయవలసిన దుస్థితి ప్రజలకు వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. పట్టించుకోవాల్సిన జిల్లా వైద్యాధికారి ఏం చేస్తున్నారు? మండలానికి ఒకఇంటర్నేషనల్ పాఠశాల ఏర్పాటు చేస్తామని మేనిఫెస్టోలో డబ్బు కొట్టి మరిచిపోయినా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉన్న ప్రభుత్వ పా-ఠశాలలు మూసేసి విధంగా చేస్తున్నారని చింత ప్రభాకర్ విమర్శించారు.. ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయుల ఖాళీలు భర్తీ చేయకుండా, విద్య వాలంటీర్లను నియమించకుండా చూద్దాం చూ-స్తున్నారని మండిపడ్డారు. విద్యా సంవత్సరం ప్రారంభమై మూడు నెలలు కావస్తున్న టీచర్ల కొరత వల్ల విద్యార్థులు చదువుకు దూరం అవుతున్నారు, కెసిఆర్ ప్రభుత్వం ఉన్నప్పుడు టీచర్ల కొరత లేకుండా ఉండేందుకు గాను విద్యా వాలంటరీలను నియమించి విద్యా బోధన



కొనసాగించాలని కాంగ్రెస్ ప్రభుత్వం ఆ దిశగా ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదన్నారు. జిల్లాలోని 1247 పాఠశాలల్లో ఒక వంద 11 ఉపాధి పోస్టులు ఖాళీగా ఉంటే పాఠశాలల్లో విద్యా బోధన ఎలా సాగుతుందో పాలకుల సమాధానం చెప్పాలన్నారు. జిల్లా విద్యాధికారులు పాఠశాలలను సందర్శిస్తే సమస్యలు వెలుగు చూ-స్తాయ్ అన్నారు రాజకీయాలు చేస్తూ రోజులు గడిపేయడం పక్కన పెడితే ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు ప్రభుత్వ పెద్దలకు అర్థ-మవుతాయి అన్నారు. పరిపాలలను గాలికి వదిలేసి కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్య పూరిత వైఖరి వల్ల రోగులకు వైద్యం అందడం లేదని పిల్లలకు విద్యా అంధకా భవిష్యత్తు ప్రశ్నార్థకం అవుతుందన్నారు.. ప్రజా పాలనంటూ ప్రచారం చేసుకునే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, జిల్లా మంత్రికి పతనమవుతున్న విద్య వైద్య శాఖల తీరు కనిపించడం లేదా అని ప్రశ్నించారు. ఇప్పటికైనా కళ్ళు తెరిచి ప్రభుత్వం ఆసుపత్రిలో అన్ని రకాల మందులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ పాఠశాలలో విద్యా వాలంటీర్లను తక్షణమే నియమించాలని పిల్లలకు విద్యాబోధన జరిగేలా చూడాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మార్పు మార్పు అంటే విద్యా బోధన నడవకపోవడం వైద్య సదుపాయం లేకపోవడమే నిజమైన మార్పుని ఆయన తెలంగాణలో వచ్చే మార్పి ఇదని ఆయన విమర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ సిడిసి చైర్మన్ బుచ్చిరెడ్డి, గ్రంథాలయాలు సంస్థ చైర్మన్ నర్హారెడ్డి పాల్గొన్నారు.

# తల్లిదండ్రులు తమ పిల్లలను క్రీడల్లో ప్రోత్సహించాలి



జిల్లా ఎస్.పి. డి.ఉదయ్ కుమార్ రెడ్డి.

అగ్రనేత న్యూస్ మెదక్ ప్రతినిధి ఆంజనేయులు :బుధవారం మెదక్ జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్.పి. డి.ఉదయ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. తల్లిదండ్రులు క్రీడల్లో రాణిస్తున్న తమ పిల్లలను ప్రోత్సహించాలని జిల్లా ఎస్.పి. డి.ఉదయ్ కుమార్ రెడ్డి .తెలిపారు. జాతీయ స్థాయి కరాటే పోటీల్లో రాణించిన మెదక్ జిల్లా పోలీస్ శాఖ హవేలి ఘనపూర్ పోలీస్ స్టేషన్ లో పని చేస్తున్న హెూం గార్డ్ వర ప్రసాద్ కుమారుడు జె. సురజ్ ని జిల్లా ఎస్.పి. డి.ఉదయ్ కుమార్ రెడ్డి . భినందించారు. ఈ నెల 04.08.2024 నాడు జాతీయ స్థాయి కరాటే %ఆ% కుంపు ఛాంపియన్ షిప్ -2024 హైదరాబాద్ లో నిర్వహించిన ఈ పోటీల్లో స్వర్ణ పతాకం సాధించారు. ఈ సందర్భంగా పతకం గెలిచిన జె. సురజ్ ని అభినందించారు. అలాగే క్రీడల్లో రాణించే వారికి ఉన్నత విధ్య అభ్యసించడంతో పాటు, ప్రభుత్వ ఉద్యోగాలను సాధించడం సులభమవుతుందని తెలియజేసారు. ఈ కార్యక్రమములో జిల్లా అదనపు ఎస్.పి.ఎస్. మహేందర్ ,మెదక్ రూరల్ సిఐ రాజశేఖర్ రెడ్డి , ఆర్.ఎస్.ఐ .నరేష్ పాల్గొన్నారు.

# కలెక్టర్ కార్యాలయం ముందు సమగ్ర ఉద్యోగుల ధర్నా

సంగారెడ్డి అగ్రనేత న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం : సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సంగారెడ్డి కలెక్టర్ కార్యాలయం ముందు సమగ్ర శిక్ష ఉద్యోగులు బుధవారం ధర్నా నిర్వహించారు. జేఏసీ అధ్యక్షుడు శేషాద్రి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు సమగ్ర శిక్ష ఉద్యోగులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చినటువంటి ఆమెని నిలబెట్టుకోవాలని ఆయన తెలిపారు శేషాద్రి మాట్లాడుతూ ప్రభుత్వాలు ఎన్ని మారిన మా బతుకులు మారడం లేదని ఆయన తెలిపారు సమగ్ర శిశు ఉద్యోగులకు ఇచ్చినటువంటి హామీలను వెంటనే అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అనంతరం డిఆర్ఓ పద్మజ రానికి వినతిపత్రం సమర్పించారు.



# జర్నలిస్టులకు ఇండ్ల జాగలు ఇవ్వండి



**-ఎన్నికల్లో ఇచ్చిన హామీని నెరవేర్చాలి**

**-మంత్రి శ్రీధర్ బాబును కలిసిన జర్నలిస్టుల హౌసింగ్ సొసైటీ నేతలు**

అగ్రనేత న్యూస్ : అర్హులైన జర్నలిస్టులందరికీ వెంటనే ఇళ్ల స్థలాలిచ్చి గత ఎన్నికల్లో ముఖ్యమంత్రి, మంత్రులు జర్నలిస్టులకిచ్చిన హామీని నెరవేర్చాలని పలువురు జర్నలిస్టు నేతలు ప్రభుత్వాన్ని కోరారు. గ్రేటర్ హైదరాబాద్ జర్నలిస్ట్స్ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటీవ్ హౌసింగ్ సొసైటీ అధ్యక్షుడు మామిడి సోమయ్య, సొసైటీ కార్యదర్శి బొల్లం శ్రీనివాస్, ఐఎఫ్ డబ్ల్యూజే జాతీయ కార్యదర్శి పి. ఆనందం తదితరులు బుధవారం సచివాలయంలో మంత్రి శ్రీధర్ బాబును కలిసి వినతి పత్రం సమర్పించారు. దీర్ఘకాలంగా పెండింగ్ లో ఉన్న జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సమస్య పై మంత్రితో చర్చించారు. జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సమస్య రాష్ట్రవ్యాప్తంగా ఉందని, ప్రధానంగా గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ఈ సమస్య జఠిలంగా ఉందని అధ్యక్షుడు మామిడి సోమయ్య మంత్రితో అన్నారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో పనిచేస్తున్న కొంత మంది జర్నలిస్టులకు గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇళ్లస్థలాలు ఇచ్చిందని, ఆ తర్వాత ప్రభుత్వాలు ఇవ్వలేదని చెప్పారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత గత పదేళ్లు అధికారంలో వున్న టీఆర్ ఎస్, బీఆర్ ఎస్ ప్రభుత్వం జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సమస్యను పట్టించుకోలేదని అన్నారు. ప్రస-్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం అయినా జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలిచ్చి గత అసెంబ్లీ ఎన్నికల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలను నె-రవేర్చాలని వారు మంత్రిని కోరారు. మంత్రిని కలిసిన ప్రతినిధి బృందంలో సొసైటీ ప్రతినిధులు సీతారామచందర్ రావు,సీహెచ్ వీరారెడ్డి, వెంకట్ రెడ్డి, మహిళా జర్నలిస్టులు పి.నాగవాణి,పుష్పలత తదితరులున్నారు. జీవో ద్వారా జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు- మంత్రి శ్రీధర్ బాబు అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వడానికి ప్రత్యేక జీవో రావాలని, ప్రభుత్వం ఆ ప్రయత్నం చేస్తుందని మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు చెప్పారు. సచివాలయంలో ఆయనను కలిసిన జర్నలిస్టుల హౌసింగ్ సొసైటీ ప్రతినిధులతో మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సమస్య చాలా కాలంగా ఉందని, ఈ సమస్యను పరిష్కరించేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోందని, దీనికి కొంత సమయం పడుతుందని అన్నారు. తమ ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి పని చేస్తుందని, జర్నలిస్టుల సమస్యల విషయంలో ముఖ్యమంత్రి చెప్పిన ప్రకారం చేస్తారని, అందుకు తనవంతు కృషి కూడా ఉంటుందని మంత్రి హామీ ఇచ్చారు.

# ఆర్థిక సహాయం అందజేసిన ఎస్పీ డి ఉదయ్ కుమార్ రెడ్డి.

అగ్రనేత న్యూస్ మెదక్ ప్రతినిధి ఆంజనేయులు : ఈ నెల 07.08.2024 నాడు మెదక్ పట్టణ పోలీస్ స్టేషన్ లో విధులు



నిర్వర్తిస్తూ రోడ్డు ప్రమాదం లో మరణించిన కానిస్టేబుల్ దుర్గపతి పి సి . నంబర్ .1886 కుటుంబానికి అండగా ఉండటానికి జిల్లాలోని తోటి సిబ్బంది అంతా కలసి 80,000/- రూపాయలను వారి కుటుంబ సభ్యులకు జిల్లా ఎస్.పి. .డి.ఉదయ్ కుమార్ రెడ్డి .మరియు జిల్లా అదనపు ఎస్.పి అడ్మిన్ ఎస్. మహేందర్ చేతులమీదుగా అందియడం జరిగినది. బుధవారం జిల్లా ఎస్.పి. డి.ఉదయ్ కుమార్ రెడ్డి . మాట్లాడుతూ.. పోలీస్ శాఖ కుటుంబంలోని ఒకరిని కోల్పోయామని వారికి అన్నీ వెళలా అండగా ఉంటామనిం అన్నారు. అలాగే దుర్గాపతి గారికి శాఖ పరంగా రావాల్సిన అన్ని బెనిఫిట్స్ అందజేయడం జరుగుతుందని ఈ సందర్భంగా తెలియజేశారు. పోలీస్ శాఖలో పనిచేసే అధికారులు, సిబ్బంది తమ ఆరోగ్యాల పట్ల జాగ్రత్తలు వహించాలని వాహనాలు నడిపేటప్పుడు తప్పకుండా హెల్మెట్ లు దరించాలని కోరారు. దుర్గాపతి ఉన్నతాదికారుల మన్ననలు పొంది ఎన్నో అవార్డులు, రివార్డులు అందుకున్నాడని అతడి సేవలను ఈ సందర్భంగా కొనియాడినారు. పోలీస్ శాఖలో పనిచేస్తూ మరణించిన వారి కుటుంబాలకు జిల్లా పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని అన్నారు.

# వెల్ఫేర్ ఎన్నికల్లో గెలిపిస్తే బస్తి మరింత అభివృద్ధి చేస్తా : చిట్టి రెడ్డి శ్రీధర్ రెడ్డి



కూకట్ పల్లి ఆగస్టు 28 (అగ్రనేత ) : కూకట్ పల్లి సర్కిల్ పాపిరెడ్డి నగర్ బస్తి వెల్ఫేర్ అసోసియేషన్ ఎన్నికల్లో తనను గెలిపిస్తే బస్తీని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని చిట్టి రెడ్డి శ్రీరెడ్డి తెలిపారు. ఇటీవల వెల్ఫేర్ కమిటీ కాలపరిమితి ముగియడంతో నూతన కమిటీ ఎన్నుకునేందుకు త్వరలో జరగబోయే ఎన్నికల్లో అధ్యక్ష పదవి పై పోటీ చేసే అభ్యర్థుల పేర్లు శ్రీశ్రీశ్రీ వీరాంజనేయ శివాలయం ఆవర-ణలో ని కమిటీ హాల్లో నమోదు చేసుకోవాలని ప్రకటించారు. ఈ సందర్భంగా బుధవారం కమిటీ హాల్ లో ఉన్న కె.వి.రాజు, గంగుల రాజిరెడ్డిల వద్దకు శ్రీధర్ రెడ్డి పెద్ద ఎత్తున బస్తిలోని ఇంటి ఓనర్లతో కలసి వెళ్ళి తన పేరును నమోదు చేయించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బస్తీ అభివృద్ధి కోసం నిరంతరం ప్రజల అందుబాటులో ఉండే తనకు ఒకసారి అవకాశం కల్పిస్తే తన ఆలోచన విధానాలతో బస్తీని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని తెలిపారు. ముఖ్యంగా శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ,కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ మరియు, పార్టీలకతీతంగా ఇతర ప్రజాప్రతినిధులతో తనకున్న సాన్నిహిత్యం బస్తీ అభివృద్ధికి తోడ్పాటు అవుతుందన్నారు. గతంలో పోటీ చేసి ఓడినా నిరుత్సాహ పడకుండా బస్తీ సమస్యల పరిష్కారం కోసం నిరంతరం ప్రజల అందుబాటులో ఉంటూ అభివృద్ధిలో కీలక పాత్ర వహించిన సందర్భాన్ని బస్తీ వాసులందరు గమనిస్తూనే ఉన్నారన్నారు. ఈ సారి జరిగే ఎన్నికల్లో తనను ఒక్కసారి అధ్యక్షుడిగా గెలిపించి తన ఆధ్వర్యంలో జరిగే అభివృద్ధిని బస్తివాసులు గమనించాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున బస్తీలోని ఇంటి యజమానులు శ్రీధర్ రెడ్డికి తమ సంపూర్ణ మద్దతును ప్రకటిస్తూ మార్పును కోరుకుంటున్నారు.కార్యక్రమంలో గడ్డం రాజేశ్వర్ రెడ్డి, మాయ రాజయ్య, దొడ్ల రామిరెడ్డి,గంగుల రాజి రెడ్డి,పర్వతాలు యాదవ్,ఈరెడ్డి దేవేందర్ రెడ్డి, చిట్టిరెడ్డి గోపాల్ రెడ్డి,బాల నర్సయ్య,దాకురి అక్కి రెడ్డి,తడకల రాజిరెడ్డి,మల్లేష్ యాదవ్,సంపత్ రెడ్డి,వావిళ్ల బుగ్గయ్య,రాజ నర్సింహ రెడ్డి,కర్ల తిరుపతి రెడ్డి,రమేష్ గుప్త,చంద్రయ్య,శ్రీనివాస్ రెడ్డి,వడ్డెర యాదగిరి,రవీందర్ రెడ్డి,వీరన్న,ఇంద్రసేనా రెడ్డి,దొడ్ల సాయి రెడ్డి,యాదగిరి మేస్త్రి,రొండ్ల మహేందర్ రెడ్డి,స్వామి,శ్రీ కాంత్,రాజి రెడ్డి,సాయి బాబా,సోమ నరసయ్య,బాల శౌరి, తదితరులు పాల్గొన్నారు.

# భక్త మార్కండేయ దేవాలయ వార్షికోత్సవంలో ఎమ్మెల్యే గాంధీ


కూకట్ పల్లి ఆగస్టు 28(అగ్రనేత ):కూకట్ పల్లి డివిజన్ పాపిరెడ్డి నగర్ లో శ్రీ ఓంకారేశ్వర శివాలయం, భక్త మార్కండేయ దేవాలయం ద్వితీయ వార్షిక మహోత్సవంలో పాల్గొన ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించరు అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే కి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఓంకారేశ్వర శివాలయం ఆశీస్సులతో నియోజకవర్గ ప్రజలందరూ ఆయు ఆరోగ్యంగా ఉండాలని కోరారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు నాయినేని చంద్రకాంత్ రావు,ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, చిట్టిరెడ్డి శ్రీధర్ రెడ్డి , ప్రభాకర్ పద్మశాలి , డ్డం రాజేశ్వర్ రెడ్డి, మాయ రాజయ్య, దొడ్ల రామిరెడ్డి,గంగుల రాజి రెడ్డి,పర్వతాలు యాదవ్,ఈరెడ్డి దేవేందర్ రెడ్డి, చిట్టిరెడ్డి గోపాల్ రెడ్డి,బాల నర్స-య్య,దాకురి అక్కి రెడ్డి,తడకల రాజిరెడ్డి,మల్లేష్ యాదవ్,సంపత్ రెడ్డి,వావిళ్ల బుగ్గయ్య,రాజ నర్సింహ రెడ్డి,సాంబ శివుడు,మల్లీ కార్జున్,వినయ్,కర్ల తిరుపతి రెడ్డి,రమేష్



గుప్త,చంద్రయ్య,నర్సింహులు,రమేష్,శ్రీనివాస్ రెడ్డి,వడ్డెర యాదగిరి,రవీందర్ రెడ్డి,వీరన్న,ఇంద్రసేనా రెడ్డి,దొడ్ల సాయి రెడ్డి,యాదగిరి,సుదర్శన్, లక్మి నారాయణమేస్త్రి,రొండ్ల మహేందర్ రెడ్డి,స్వామి,శ్రీ కాంత్,రాజి రెడ్డి,సాయి బాబా,సోమ నరసయ్య,బాల శౌరి, తదితరులు పాల్గొన్నారు.

# గణపతి దేవాలయ ప్రథమ వార్షికోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే కృష్ణారావు

కూకట్ పల్లి ఆగస్టు 28 (అగ్రనేత ) కూకట్ పల్లి నియోజకవర్గం : కె పి హెచ్ బి డివిజన్ 9వ ఫేస్ %శ్రీ% శ్రీ శ్రీ శ్రీ విజయ గణపతి దేవాలయ ప్రథమ వార్షికోత్సవం లో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు , కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ గణపతి హెూమం, సుబ్రహ్మణ్యం, అయ్యప్ప మూలమంత్ర హెూమములు, నిత్య హెూమములు, పాలాభిషేకం అనంతరం పుష్పార్చన మరియు స్వామివారి శాంతి కల్యాణం నిర్వహించారని అత్యంత వైభవంగా జరుగుతున్న మహెూత్సవంలో ప్రజలందరూ పాల్గొని ఆ విఘ్నేశ్వ-రుని ఆశీస్సులు పొందాలని కోరారు.



# బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికీ కృషి చేస్తా

**బీజేపీ ఓబిసి రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా ఎన్నికైన వెంగల మధు-సూదన్.**

**ఎంపీ ఈటేల రాజేందర్ ని మర్యాదపూర్వకంగా కలిసినా వెంగాల మధుసూదన్.**

కీసర మండల అగ్రనేత న్యూస్ : మేడ్చల్ జిల్లా నాగారం మున్సిపాలిటీ రాష్ట్ర బీజేపీ ఓబీసీ మోర్చ కార్యవర్గ సభ్యులు గా నాగారం మున్సిపాలిటీ వెంగాల మధుసూదన్ నూ నియమిస్తూ రాష్ట్ర బీజేపీ ఓబీసీ అధ్యక్షులు గంధమల్ల ఆనంద్ గౌడ్ ఉత్తర్వులు జారీ చేసి నియామక పత్రాన్ని అందజేశారు. మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ నూ రాష్ట్ర ఓబీసీ మొర్చా కార్యవర్గ సభ్యులు గా ఎన్నికైన సందర్భంగా వెంగల మధుసూదన్ మర్యాద పూర్వకంగా కలిశారు. పార్టీ నీ బలపరచి, రాష్ట్ర బడుగు బలహీన వర్గాల నూ అభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళ్లాలని ఎంపీ ఈటెల రాజేందర్ అన్నారు.ఈ సందర్భంగా వెంగళ మధుసూదన్



మాట్లాడుతూ.రాష్ట్ర బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కీ కృషి చేస్తూ వారిని రాజకీయంగా, ఆర్థికంగా వారి అభివృద్ధి కి కృషి చేస్తానన్నారు. అలాగే పార్టినీ పటిష్టపరిచి సంస్థాగతంగా బలపరచడానికి తోడ్పడుతనాని వెంగళ మధుసూదన్ అన్నారు.

# మేడ్చల్ జిల్లా కలెక్టర్ ను కలిసిన పి ఆర్ టి యు టి నూతన కార్యవర్గం



కూకట్ పల్లి ఆగస్టు 28 (అగ్రనేత ) కూకట్ పల్లి నియోజకవర్గం,

మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా పి ఆర్ టీ యు సి సంఘం నూతనంగా ఎన్నికైన సందర్భంగా బుధవారం మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్ పిట్రోని కలిశారు. కలిసిన వారిలో జిల్లా సంఘం నూతన అధ్యక్షులు రామేశ్వర్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఆనంద్ రెడ్డి , కూకట్ పల్లి మండల అధ్యక్షులు వెంకట్ నేతృత్వంలో జిల్లా కార్యవర్గం మర్యాదపూర్వకంగా కాలిశారు. ఈ కార్యక్రమంలో సంఘం అసోసియేట్ అధ్యక్షులు జె.నరేందర్ గౌడ్ మల్లికార్జున రావు, మహిళా అసోసియేట్ అధ్యక్షులు విజయలక్ష్మి, ఉపాధ్యక్షులు జెపిర్ విట్టల్, చెన్నయ్య, శ్రీనివాస్ బాబు, జి.రఘునాథ్ రెడ్డి, వెంకటయ్య, మహిళా ఉపాధ్యక్షులు చైతన్య, కార్యదర్శులు, పి. రవీందర్ రెడ్డి, ఆకుల సత్యం, వి. వెంకట్ రెడ్డి, అనంత్ రెడ్డి, టి. ప్రదీప్ సింగ్, మహిళా కార్యదర్శి షేక్ నశీర్ లు పాల్గొన్నారు.

# ప్రైవేట్ కంపెనీకి పట్టగా మారిన ప్రభుత్వ భూమి.

**కుంటలోకి కంపేనీ కలుషిత వ్యర్థాలతో మృత్యు వాత పడుతున్న ముగా జీవలు**

తూప్రాన్ అగ్రనేత న్యూస్ ప్రతినిధి నవీన్ : సిద్దిపేట జిల్లా ములుగు కొత్తరీరు గ్రామ పరిధిలోని గునె%శీ%వాని కుంట సర్వే నంబర్ 290 లొని 9-22ఎకరాల పఙ్రుత్వ భూమి గత పఙ్రుత్వంలోని దరణి తప్పిదాల వలన కొందరి స్వర్దల కొరకు ప్రభుత్వ భూమి నీ ఒక పట్రైవేట్ కంపెనీ పేరుగా చూపిస్తుందని దానిని వెంటనే తొలగించాలని, అక్కడ ఉన్న మరో డెలివరి కంపెనీ నుండి వచ్చే కలుషిత నీటిని కుంట లోకి వదలడం ద్వరా ఆ నీటిని తాగుతున్న పశువులు మరియు నీటిలోని చేపలు మృత్యువాత పడుతున్నయని గ్రామస్తులు వాపోయారు , జిల్లా అధికారులు తక్షణమే స్పందించి దీని పై చట్ట శాఖ పరమైన చర్యలు తీసుకుని పఙ్రుత్వ భూమిని



రక్షించాలని బుదవారం రోజున సిద్దిపేట జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో కలెక్టర్ కు , మెదక్ ఎంపీ రఘునందన్ రావుకు లకు వినతిపత్రం అందజేశారు, ఎంపీని కలిసిన వారిలో రజినీకాంత్, సతీష్, అరుణ్,పస్రాద్ , శివ కుమార్, నవీన్, నరేష్ గ్రామస్తుల నాయకులు యువకులు పాల్గొన్నారు.

# క్వారీలో ఈతకు వెళ్లిన ఇద్దరు యువకులు మృతి

తూప్రాన్ అగ్రనేత న్యూస్ ప్రతినిధి నవీన్ : మెదక్ జిల్లా మా-సాయిపేట మండల కేంద్రంలో విషాదం చోటుచేసుకుంది. మా-సాయిపేట గ్రామానికి చెందిన డప్పు నవీన్, నెల్లూరు రాము అనే ఇద్దరు యువకులు మంగళవారం తన స్నేహితులతో కలిసి గ్రామ శివారులోని ఒక క్వారీ గుంతలో నీటిలో స్నానానికి వెళ్లారు. అయితే ఇద్దరు యువకులు గల్లంతు కాగా అతనితో పాటు ఉన్న మరో య-ువకుడు ప్రాణాలతో బయటపడ్డారు. గ్రామానికి చేరుకొని విషయం కుటుంబ సభ్యులకు తెలియజేయడంతో ఘటన స్థలానికి చేరుకున్న కుటుంబ సభ్యులు మృతదేహాలను గజ ఈత గల సహాయంతో గాలింపులు చేపట్టగా ఇద్దరి యువకుల మృతదేహలు లభించాయి ఇద్దరి యువకుల మృతితో కుటుంబ సభ్యుల రొదనాలు మిన్నంటాయి



, గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి

# ప్రభుత్వం నిరుపేదలకు పక్కా ఇళ్లను కట్టించాలి



**-అబ్బ గొని అశోక్ గౌడ్ డిమాండ్**

**ఆర్మూర్ ఆగస్టు 28, అగ్రనేత ప్రతినిధి లిక్కి శ్రావణ్**

రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ ఎస్టీ బీసీ లకు ఇల్లు లేని నిరుపేదలకు కులవృత్తులు చేసుకునే కార్మికులకు పక్కా ఇళ్లను కట్టించాలని అబ్బ గోని అశోక్ గౌడ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదేవిధంగా బీసీ కుల గణన జరిపించాలని కేంద్ర ప్రభుత్వాన్ని మరియు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కామారెడ్డి డెక్లరేషన్ లో భాగంగా 42% స్థానిక సంస్థ ఎన్నికలలో బీసీలకు రిజర్వేషన్లు ప్రకటించాలని తెలియజేశారు.

# శ్రీలేఖ ను శాలువాతో సన్మానించిన హంస ఫౌండేషన్



అగ్రనేత ప్రతినిధి రామన్నపేటలిరామన్నపేట మండలంలోని నీర్నంల గ్రామానికి చెందిన సుర్వి శ్రీలేఖ శ్రవణ్. హెుఅసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరింగ్ ఏ ఈ ఈ)లో సెలెక్ట్ అయినందునహేసుర్వి శ్రీలేఖను తెలంగాణ ఉద్యమ ఫోరం రాష్ట్ర మైనార్టీ సెల్ కన్వీనర్,హంస ఫౌండేషన్ జిల్లా ఉపాధ్యక్షులు షేక్ చాంద్ మరియు గౌడ సంఘ జిల్లా అధ్యక్షులు పరిటాల రవి కుమార్ ఆమెను శాలువాతో సన్మానం చేసినారు.అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కూనూరు శ్రీనివాస్ సుర్వి కృష్ణ, సర్ధ కృష్ణ ,చింటూ తదితరులు పాల్గొన్నారు.

# స్టడీ సెంటర్‌ను సందర్శించిన జాయింట్ డైరెక్టర్ ధర్మానాయక్



అగ్రనేత ప్రతినిధి భువనగిరి : యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని శ్రీ లక్ష్మీ నరసింహస్వామి డిగ్రీ కళాశాలలోని డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ స్టడీ సెంటర్ ను బుధవారం యునివర్సిటీ జాయింట్ డైరెక్టర్ ధర్మానాయక్ సందర్శించారు. ఈ సందర్భంగా స్టడీ సెంటర్ కు సంబంధించిన నిర్వాహకులతో, సంబంధిత సబ్జెక్టులకు చెందిన కౌన్సిలర్ల తో సమావేశమై , వివిధ అంశాలపై చర్చించారు. స్టడీ సెంటర్‌లో ఎక్కువ మంది విద్యార్థులను చేర్పించుటకు వినూత్నమైన ఔట్‌రీచ్ కార్యక్రమాలు, మెరుగైన అకడమిక్ ఆఫర్‌లు, మౌలిక సదుపాయాలపై దృష్టి పెట్టాలని నిర్వాహకులకు ఆయన సూచించారు. అనంతరం యునివర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ సుధారాణి ఫోన్ ఇన్ కార్యక్రమంలో మాట్లాడుతూ డిగ్రీ, పీజి విద్యలను చదువుకోవాలనుకునే వారికి అందుబాటులో ఉండేలా, నాణ్యమైన విద్యను అందించడానికి గత 40 సంవత్సరాలుగా యునివర్సిటీ పనిచేస్తుందన్నారు. నేటి పోటీ ప్రపంచంలో విద్యార్థులు విజయాలు సాధించడానికి అవసరమైన నైపుణ్యాలను, పరిజ్ఞానాన్ని అందించడానికి అధ్యయన కేంద్రాలు రెట్టింపు ప్రయత్నాలను చేయాలని ఆమె కోరారు.ఈ సందర్భంగా, స్టడీ సెంటర్ కో ఆర్డినేటర్‌హో డాక్టర్ గంజి రమేశ్ వినతిపై స్టడీ సెంటర్ కు కావలసిన ఫర్నీచర్, లాప్ టాప్, ప్రింటర్ మొదలైన మౌలిక సదుపాయాలు వెంటనే సమకూర్చుటకు జాయింట్ డైరెక్టర్ ధర్మానాయక్ సమ్మతిని తెలియజేశారు. ఈ సమావేశంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్. శ్రీనివాస్, స్టడీ సెంటర్ కో- ఆర్డినేర్ డాక్టర్ జి.రమేశ్, స్టడీ సెంటర్ జాక్టో బి.బాలయ్య, అధ్యాపకులు బాల్ రెడ్డి, సుధ, శివప్రసాద్, సత్యనారాయణ, బాల రాజు, పాండురంగం, లింగ స్వామి, శివ, పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# రెండవ పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీ జె శ్రీనివాస్‌ని మర్యాదపూర్వకంగా కలసిన గూడూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు




గూడూరు, అగ్రనేత :గూడూరు రెండో పట్టణ సీఐ జె.శ్రీనివాస్ ని నేడు నియోజకవర్గ టిడిపి నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి , పుష్పగుచ్చం అందించి స్వాగతం పలకడం జరిగింది .ఈ సందర్భంగా వారు గూడూరు రెండవ పట్టణ పరిధిలోని అండర్ బ్రిడ్జి వద్ద ట్రాఫిక్ నియంత్రణ , రెండో పట్టణ పరిధిలోని గంజాయి అక్రమ వ్యాపారం , జూదం లాంటి సమస్యలపై తగు చర్యలు తీసుకోవాలని వారికి విన్నవించడం జరిగింది . సి ఐ. స్పందిస్తూ స్టేషన్ పరిధిలోని సమస్యలన్నిటిని అతి త్వ-రలో పరిష్కరిస్తానని వారికి హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి నెల్లటూరు భాస్కర రెడ్డి, తిరుపతి పార్లమెంట్ అధికార ప్రతినిధి బిల్లు చెంచు రామయ్య , తిరుపతి పార్లమెంట్ క్రిస్టియన్ సెల్ అధ్యక్షుడు తాతపూడి ఇశ్రాయేల్ కుమార్, గూడూరు నియోజకవర్గ ముస్లిం మైనారిటీ సెల్ అధ్యక్షుడు అబ్దుల్ రహీం గూడూరు పట్టణ ఉపాధ్యక్షుడు అరికట్ల మస్తాన్ నాయుడు తదితరులు పాల్గొన్నారు

Printed, Published and Owned by UPPUGALLA SANTHOSH KUMAR H.NO. 10-19/286/1, RAVINDRA NAGAR COLONY, NAGARAM VILLAGE, KEESERA MANDAL, DIST.RANGA REDDY, PIN -500083, TELANGANA, Printed at SRI SAI GRAPHICS 9-52/3, ROAD NO.8,S.V.NAGAR, NAGARAM KEESARA, DIST. RANGA REDDY, PIN -500083, TELANGANA . RNI No : TELTEL/2015/66279 Editor : UPPUGALLA SANTHOSH KUMAR Cell : +918247019090. Email : agranetha@gmail.co